ఈ వారం శృంగారకథ

# నాకు మీరు కావాలి

ఆశ పడినది ఏదో దొరకలేదన్నట్లుగా... నిరాశగా సాయం సంధ్య వాలిపోతోంది.

రమణి తనకిష్టమైన గులాబీ మొక్కలకు నీళ్ళు పోస్తోంది.

వృత్తిపరంగా బ్యాంక్ ఆఫీసర్! సంఘపరంగా... పెళ్ళికాని ఒంటరి!

ఆమె కోమలమైన కళ్ళ చాటు కాంతి... ఎంతో ఆప్యాయతను కనబరచే ఆమె పెదవుల కదలిక... ఈసు మాత్రమైనా బిగువు తగ్గని శరీరపు పొందిక!

మగతనం ఉన్న మనిషి ఆమెను చూస్తే... సంభాళించుకోటం కష్టమే అవుతుంది.

ఆడతనం కూర్చే హంగుల్నీ... పొంగుల్నీ... ఆడంబరంగా కాకుండా... ఎంతో అపురూపంగా పోషిస్తున్న జాగ్రత్త ఏదో ఆమెలో కనిపిస్తుంది.

ఆమె జుట్టులో అక్కడక్కడా కనిపించే ఒకటి... అర... తెల్ల వెంట్రుకలను బట్టి అనుకోవాలి... ఆమె వయసు ఎక్కువే వుంటుందని.

మొక్కలకు నీళ్ళు పోస్తున్న ఆమె... గేటు చప్పుడైతే అటు చూసింది.

వాసే గేటు తీసుకొని ఆమెనే చూస్తూ నిలబడ్డాడు.

"రా వాసూ... కమాన్! హాల్లో కూర్చో వస్తాను" అందామె.

వాసు లోపలికి వెళ్ళాడు.

వాసు వయసు పద్దెనిమిది సంవత్సరాలు. ఇంకా మీసాలు కూడా సరిగా రాని పసితనం అతని ముఖంలో కనిపిస్తుంది. అప్పుడే వికసించిన పువ్వులా ముద్దుగా వుంటాడు. అతను రమణి కొలీగ్ శంకర్రావు కొడుకు. అప్పుడప్పుడు వస్తుంటాడు. కొన్నిరోజులు ఆమె దగ్గర అకౌంట్స్ చెప్పించుకొన్నాడు.

"ఏం వాసూ! ఈ మధ్య కనిపించటం లేదు. కాఫీ తీస్కో!" అని కాఫీ కప్పు వాసు ముందుంచి, ఎదురుగా కూర్చొని కాఫీ సిప్ చేస్తోందామె.

వాసు మౌనంగా కాఫీ కప్పును తీసుకొన్నాడు.

"నాన్నగారు ఇంట్లో వున్నారా!"

"లేరు... క్లబ్బుకి వెళ్ళారు" నేల చూపులు చూస్తూ అన్నాడు.

ఇద్దరి మధ్య కొన్ని క్షణాలు గడిచాయి.

"ఏంటి వాసూ! ఏదైనా మాట్లాడు. సినిమాలేమైనా చూశావా!" నవ్వు ముఖంతో అడిగిందామె.

ఆమె నవ్వును ఎంతో ఉద్వేగంతో చూస్తున్నాడు.

"విన్నే! ఏంటలా చూస్తావ్. ఆఫ్ మైండెడ్‌గా కనిపిస్తున్నావు. ఒంట్లో బాగా లేదా!"

అతను ఒక్క క్షణం ఆగి...

"మీతో... ఒక విషయం చెప్పాలని వచ్చాను."

"చెప్పు... దానికి ఆలోచన ఎందుకు వాసూ!" ఆప్యాయంగా అందామె.

"నాకు... మీరంటే... ఇష్టం" అతని మాటలలో ఒకరకమైన బెదురు.

ఆమె 'అంతేనా' అన్నట్లు ఆనందంగా నవ్వింది.

"నాకూ నువ్వంటే ఇష్టమే! మంచి కుర్రాడివి... బాగా చదువుతావు" ఎదురుగా ఉన్న వీక్లీ తిరగేస్తూ అందామె.

"నాకు మీరు కావాలి..." చాలా ఫర్మ్‌గా అన్నాడు.

ఆమె షాక్...

"ఏంటి నువ్వనేది."

"అవును... మీరన్నా... మీ అందమన్నా నాకు ఎంతో ఇష్టం. దొంగచాటుగా మీ అందాన్ని ప్రతిరోజూ గమనిస్తుంటాను. మిమ్మల్ని చూడకుండా ఒక్కరోజు కూడా ఉండలేక పోతున్నాను. నాకు మీరంటే...! నాకు మీరు కావాలి!!

అతని ఒక్కొక్క మాట రాయిలా వచ్చి తగులుతోందామెకు.

> "ఇలా మిమ్మల్ని అడగడం తప్పో ఒప్పో నాకు తెలీదు. మీ మీద ఉన్న కోరిక నన్ను అల్లాడిస్తోంది. దేనిమీదా కాన్‌సంట్రేట్ చెయ్యలేకపోతున్నాను.. ఎటుచూసినా మీరు— మీ అందమైన రూపం!"

"స్టాప్. నువ్వు తెలివుండే మాట్లాడుతున్నావా! మంచి కుర్రాడివి కదా అని చనువిస్తే... నో! నీకన్నా రెండు రెట్లు ఎక్కువ వయస్సు వుంటుంది నాకు. నాతో నీవు... ఛీ! అనుకోడానికే అసహ్యంగా ఉంది. మీ డాడీతో..."

ఆమె మాటలను కట్ చేస్తూ...

"నాకు తెల్సు మా డాడీతో నా గురించి చెబుతానంటారని. మీరేమైనా చెయ్యండి. కొట్టండి... తిట్టండి. ఏం చేసినా పరవాలేదు. కానీ నాకు మీరు కావాలి."

ఒక్క క్షణం ఆగి మళ్ళీ తానే అన్నాడు.

"ఇలా మిమ్మల్ని అడగటం తప్పో... ఒప్పో... నాకు తెలియదు. మీ మీద ఉన్న కోరిక నన్ను అల్లాడిస్తోంది. దేనిమీదా కాన్సెంట్రేట్ చెయ్యలేకపోతున్నాను. ఎటు చూసినా... మీరూ... మీ అందమైన రూపం! మీరు ఒంటరి అన్న... ఏదో జాలి. మీరు లేకపోతే బ్రతకలేనన్న... అదోరకమైన

ఒక్కొక్క రాత్రి... అదుపుతప్పిన శరీరంలో... ఆడతనం తెచ్చే ఆరాటంతో నిండిన వెచ్చటి తడి,.. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి అమాంతం తన మంచం మీాద ప్రత్యక్షమవుతాడు.

ప్రేమ...'' కన్నీళ్ళతో అన్నాడు.

ఆమెకేమి చెప్పాలో తెలియటం లేదు. ఆమె కళ్ళలో కూడా తడి. ఆమె కళ్ళకు వాసు పద్దెనిమిదేళ్ళ కుర్రాడిలా కనిపించటం లేదు. ఎన్నో అనుభవాలు చూసిన మగధీరుడిలా వున్నాడు. అవకాశం దొరికితే ఆడదాన్ని ఆటబొమ్మను వేయగల రాక్షసుడిలా కనిపిస్తున్నాడు.

ఏదో నిర్ణయించుకొన్నవాడిలా లేవాడు వాసు.

''రేపు రాత్రి సెకండ షోకి వెళ్తానని చెప్పి ఇక్కడికి వస్తాను. నాకు మీరు కావాలి. లేకపోతే...'' పూర్తి చెయ్యకుండానే కన్నీళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

ఆ షాక్ నుంచి తేరుకోవటం కష్టమయ్యింది రమణికి.

● ● ●


నిద్ర రావటం లేదు.

అంతా గాఢాంధకారంగా అనిపిస్తోంది.

ఎటుచూసినా వాసుయే కనిపిస్తున్నాడు... అతని మాటలే వినిపిస్తున్నాయి.

''నాకు మీరు కావాలి.... నాకు మీరు కావాలి...''

శర్మాజీ.



చెవులు గట్టిగా మూసుకొంది.

ఒక్కొక్క రాత్రి అదుపుతప్పిన శరీరంలో ఆడతనం తెచ్చే ఆరాటంతో నిండిన వెచ్చటి తడి! మూలమూలల్లో జరిగే అలజడి రేపిన కోరికల మైకంలో... తప్పు చెయ్యాలని వు[illegible] చెయ్యక... కన్నీళ్లతో కరిగించిన రా[illegible]లెన్నో!

[illegible]వరో గుర్తు తెలియని వ్యక్తి అమాంతం తన మంచం మీద ప్రత్యక్షమవుతాడు.

ఆమె ఒంటిమీదున్న ఒక్క 'నైటీ'ని సుకుమారంగా విప్పేసి, ఓ మూలకు విసిరేస్తాడు.

సిగ్గు నిండిన కళ్ళతో చూసీ చూడనట్లు అతనిని చూస్తే అర్థమవుతుంది. అతను కూడా తనలాగే నగ్నంగా వున్నాడని.

అలాంటి సందర్భాలలో వాటి ఉపయోగం 'అదీ' అని తెలియని ఆ రెండూ... అతని అరచేతుల్లో చపాతి పిండి ముద్దల్లా... కసికి బలి అవుతున్నా... ఆపాలనిపించని అదుపు తప్పిన ఆరాటం.

అంతఃపురాన్ని ఎవరో ఆక్రమించిన అలికిడి. అదుపుతప్పి తగులుతున్న కుదుపు కుదుపులో 'ఈ జన్మ సాఫల్యం ఇదేనా' అనిపించే వెనుక ముందులు చూడని అమర సుఖం.

వీగని మత్తులో ఒకటి, రెండు, మూడు లెక్కకందని తీయని జల్లులు.

పేరుకుపోయిన సిరినంతా దోచుకొన్నట్లుగా అలసట వాటున చెమ్మగిల్లిన శరీరం. అంతవరకూ... దేనికీ సందివ్వని బిగువంతా రాలిపోయిన అనుభూతి.

కళ్ళు తెరచి చూస్తే ఎవరూ కనిపించరు. ఒంటిమీదున్న నైటీ తడిసి, తన కలలకు సాక్ష్యం ఇస్తుంది.

ఇలా ఎన్నో రాత్రులు గడిచిపోయాయి. ఎంతో సంఘర్షణ భరించింది. అయినా ఏ మగాడికీ లొంగ లేదు.

కారణం! ర...ఘు!

కాలేజి రోజుల్లో ప్రాణం!

ఎంత హాయిగా గడిచాయి ఆ రోజులు!

అతనూ... ఆమె! ఎక్కడ చూసినా వారు ఇద్దరే!

అతను అందించే దొంగ ముద్దులు... కౌగిలిలో 'ఆ పని' తప్ప... అన్నింటినీ రుచి చూశారిద్దరూ.

ఇంకా కొన్నిరోజులు గడిస్తే... ఆ హద్దు కూడా దాటేవారు.

కానీ... రఘుని సుజాతతో అతని గదిలో చూసింది రమణి. తను వచ్చానన్న విషయం కూడా గమనించేని స్వర్గంలో ఊగిపోతున్నారిద్దరూ.

ఆవేశంతో తిరిగొచ్చింది.

'మగ' అంటే 'మృగం' అనే నిర్ణయాన్ని ఆనాడు తీసుకొంది.

మరి... ఇప్పుడు వాసు! నిన్న కాక మొన్న స్కూల్ ఫైనల్ పూర్తి చేసుకున్న కుర్రాడికీ తనమీద...!

అతనికి తన మీదున్న ఇష్టాన్ని చెరపాలి. ఎలా!

ఆ ఇంటిని సమీపించాడు. గేటు తెరిచి చూసి అదిరిపడ్డాడు.

తన తండ్రి స్కూటర్!

తలుపు తెరచి ఉంది. లోపలికి చూశాడు. తన తండ్రి కాల్చే సిగరెట్ పెట్టె, లైటరు టీపాయ్ మీద వున్నాయి. ఏదో అనుమానంగా తోచి లోపలికి వెళ్ళాడు. నాలుగు వైపులా చూశాడు. బెడ్‌రూం తలుపు ఓరగా వేసి ఉంది.

తెగని ఆలోచన్ల మధ్య, తనకు తెలియకుండానే నిద్రలోకి జారుకొంది రమణి.

● ● ●

వాసు, సందు మలుపు తిరుగుతూ టైము చూసుకొన్నాడు. రాత్రి ఎనిమిది గంటలు అవుతోంది. ఆమె కోరిక తప్పక తీరుస్తుంది. తనంటే ఆమెకు కూడా ఇష్టమేనందిగా!

ఎంతో కాలంగా తనలో అలజడి సృష్టించిన ఆమె అందం ఈ రోజు తనకు అందబోతోంది.

మెల్లగా వెళ్లి తలుపు తోశాడు.

ఎదురుగా మంచం మీద దృశ్యం చూసి షాక్ అయ్యాడు.

తన ఆరాధ్య దేవత గుండెల మీద తన తండ్రి. ఆమె అతనిని కౌగిలించుకొని ప్రక్కనే పడుకొని ఉంది.

తలుపు వేసిన శబ్దంతో ఆమె ఉలిక్కిపడి చూసింది. వాసు ఆమెను చూసి వెనక్కు తిరిగాడు.

ఆమె మంచం మీద నుంచి లేచి పరుగున వచ్చి 'వాసూ' అని పిలిచింది.

వాసు 'థుఫ్' అని ఉమ్మేసి గేటు దాటి వెళ్ళాడు.

ఎన్నో ఆశలతో వచ్చిన వాడు ఆవేశంతో వెళ్తున్నాడు. తన తండ్రి గురించి రకరకాలుగా విన్నాడు కానీ ఈ రోజు ప్రత్యక్షంగా చూశాడు. అతని మనసులో తండ్రి గురించి కంటే, ఆమె తనను మోసం చేసిందన్నట్లుగా గాయం అయ్యింది.

రమణి ఒక నిట్టూర్పు విడిచి, లోపలికి వచ్చి, మత్తుగా పడుకొని ఉన్న ప్రకాశరావుని చేతుల్తో ఎత్తి తీసుకొచ్చి సోఫాలో పడుకోబెట్టింది.

అతనిలో స్పర్శ లేదు. అతని ముఖం మీద నీళ్ళు చల్లింది. మెల్లగా కళ్ళు తెరిచాడు. తన పరిస్థితికి ఉలిక్కిపడి లేచి.

"సారీ... రమణీ" అని తనను తాను సర్దుకొంటూ లేచి కూర్చున్నాడు.

"ఏమైంది సార్" ఏమీ తెలియనట్లుగా అడిగింది.

"కాఫీ తాగిన వెంటనే... తలంతా దిమ్ముగా మారి, కళ్ళు తిరిగినట్లయ్యింది" తల పట్టుకొంటూ అన్నాడు ప్రకాశరావు.

"డాక్టర్ని పిలవానా"

"నో...నో! నో ప్రాబ్లం. నేను వెళ్తానమ్మా. నీ ట్రాన్స్‌ఫర్ గురించి ఆర్.ఎం. గారితో మాట్లాడతాను" అని లేచాడు.

"థాంక్యూ సార్. బ్రదర్‌లా కష్టంలో ఆదుకొంటున్న మీకు ఋణపడి ఉంటాను" కృతజ్ఞతగా నమస్కరించింది.

"ఇంత చిన్న విషయానికి అంత పెద్ద మాటలెందుకమ్మా ఓ.కె. వస్తాను" అని బయటకు వెళ్ళాడు.

పాపం... ఆయనకేం తెలుసు. తను ఆయన్నుంచి పొందిన సహాయం!

కోరికతో నలిగిపోతున్న వాసు మనసులో తనమీద ద్వేషం, అసహ్యం చోటుచేసుకొంటాయి.

ఇక తన దగ్గరకు రాడు. పూర్ బాయ్!

ప్రకాశరావు తాగిన కాఫీ కప్పు అడుగున వున్న మత్తు మందు కలిపిన కాఫీని వాష్ బేసిన్‌లో పోసి, కడిగి, ఖాళీ కప్పును చూసి తృప్తి పడింది రమణి.

●

### నిన్నొదిలి వుండలేను

"సుశీ! నిన్నొదిలి ఒక్క క్షణం వుండలేక పోతున్నాను. నాల్రోజులపాటు ఎలా వుండగలనో ఏమో" చెప్పాడు రామారావు.

"ఇంతకీ ఎక్కడికి వెళుతున్నారు" అడిగింది సుశీల.

"పెళ్ళిచూపులకు."

— క[illegible]ంటి మురళీకృష్ణ.